క్లుప్తంగా

సమైక్యతా దినోత్సవం పేరిట మోసం



మహబూబాబాద్ అర్బన్: ఎన్నికల సమయం దగ్గరపడుతున్న సమయంలో సమైక్యతా దినోత్సవం పేరిట ప్రజలను సీఎం కేసీఆర్ మోసం చేస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఒద్దిరాజు రామచందర్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఆదివారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందుగా సర్దార్ వల్లబాయ్ పటేల్ చిత్రపటానికి జిల్లా అధ్యక్షుడు ఒద్దిరాజు రామచందర్‌రావు పూలమాల వేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం వెంటనే అధికారికంగా తెలంగాణ విమోచన వేడుకలను నిర్వహించాలన్నారు. విమోచన పోరాటాన్ని పాఠ్య పుస్తకాల్లో చేర్చాలన్నారు. కార్యక్రమంలో పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ సింగారపు సతీష్, అసెంబ్లీ కన్వీనర్ మోసంగి మురళి, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు సిరికొండ సంపత్, పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లె సందీప్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమ్మె



గార్ల/నెల్లికుదురు/దంతాలపల్లి: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం గార్లలో అంగన్‌వాడీలు బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు. నెల్లికుదురులో అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సీఐటీయూ మండల కార్యదర్శి ఇస్సం పెల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దంతాలపల్లిలో నర్సింహులపేట జెడ్పీటీసీ సభ్యురాలు, బీజేపీ నియోజకవర్గం నాయకురాలు భుక్య సంగీత అన్నారు. అంగన్‌వాడీల సమ్మెకు సంఘీభావం తెలిపారు.

నేత్రదానం చేయడానికి ముందుకురావాలి

తొర్రూరు రూరల్: అపోహలు వీడి నేత్రదానం చేసేందుకు అన్నివర్గాల ప్రజలు ముందుకు రావాలని జిల్లా సీడబ్ల్యూసీ చైర్మన్ డాక్టర్ నాగవాణి, వైస్ ఎంపీపీ శ్యాంసుందర్‌రెడ్డి కోరారు. ఆదివారం మండలంలోని పత్తేపురం గ్రామంలో సదాశయ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో సంస్మరణ సభను నిర్వహించి, అనంతరం నేత్రదానం చేసిన శైలాజ కుటుంబానికి అభినందన పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు లింగమూర్తి, సోమేశ్వర్, అల్లాబాబు పాల్గొన్నారు.

విజయభేరి సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



సాక్షి నెట్‌వర్క్: హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన కాంగ్రెస్ విజయభేరి బహిరంగ సభకు కాంగ్రెస్ శ్రేణులు ఆదివారం తరలివెళ్లారు. గ్రామాల నుంచి వెళ్లిన వాహనాలకు నాయకులు జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడారు. తుక్కుగూడ సభతో బీఆర్ఎస్ పతనం ప్రారంభమైందని అన్నారు.

మట్టిగణపతి విగ్రహాల పంపిణీ



డోర్నకల్: స్థానిక గాంధీ సెంటర్‌లో ఆదివారం కౌన్సిలర్లు బోరగళ్ల శరత్, బసిక అశోక్, మున్సిపల్ హెల్త్ ఇన్‌చార్జ్ అహ్మద్ స్థానికులకు మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు.

కేసముద్రం: మండల కేంద్రంలోని సరస్వతి జ్యూవెల్లర్స్ నిర్వాహకుడు తంగెళ్లపల్లి భాస్కరాచారి ఆధ్వర్యంలో 300 మట్టి గణపతి విగ్రహాలను, ఎస్సై తిరుపతి చేతుల మీదుగా ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎండి.నజీర్‌అహ్మద్, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు గుగులోతు వీరునాయక్, గుల్లెపల్లి రాజేష్, హరిలాల్, సామలనర్సయ్య, శంకరయ్య, చక్రపాణి, రమేష్, రాము, నర్సయ్య పాల్గొన్నారు.

కురవి: మట్టి గణపతులను ప్రతిష్ఠించాలని హెచ్‌ఎం చిన్నం ప్రదీప్‌కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని సూదనపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి మట్టి వినాయకులను తయారు చేశారు.

జాతీయ సమైక్యతా దినోత్సవం

తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలు ఆదివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ, తహసీల్దార్, మున్సిపాలిటీ కార్యాలయంతోపాటు ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు.

- సాక్షి నెట్‌వర్క్



మహబూబాబాద్: జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎంపీ కవిత, ఎమ్మెల్యే శంకర్‌నాయక్



మరిపెడ: జెండావందనం చేస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్, తదితరులు



కురవి: జెండా వందనం చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



మహబూబాబాద్ అర్బన్: జెండా వందనం చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ బిందు



కేసముద్రం: మార్కెట్‌లో జెండావిష్కరణలో చైర్‌పర్సన్ నీలం సుహాసిని



మహబూబాబాద్: జెండా ఎగురవేస్తున్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ నవీన్‌రావు



బయ్యారం: జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ మౌనిక



దోర్నకల్: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ నాగభవాని



నెల్లికుదురు: జెండా వందనం చేస్తున్న ఎస్సై క్రాంతికిరణ్, తదితరులు



గూడూరు: జెండాకు వందనం చేస్తున్న ఎంపీపీ సుజాత, తదితరులు



దంతాపల్లి: జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ ఉమామల్లారెడ్డి



తొర్రూరు రూరల్: వెలికట్టలో జెండా ఆవిష్కరణలో ప్రజాప్రతినిధులు



గార్ల: జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ శివాజీచౌహాన్



కొత్తగూడ: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ రమాదేవి

ప్రత్యేకం 'గోమయ గణపతి'

- 23 ఏళ్లుగా ఉత్సవాల నిర్వహణ



గోమయ గణపతి

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని వివేకానంద సెంటరులో గల శ్రీ మహాలక్ష్మి గణపతి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా గోమయ గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈనెల 18వ తేదీ నుంచి 10వ తేదీ వరకు గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించేందుకు ట్రస్టు సభ్యులు శ్రీరంగం రాధిక, ఎస్‌వీ నాగేశ్వర్‌రావు, శ్రీరంగం రాజేశ్వరి, రామారావు, సోమ రజిత, శ్రీనివాస్, సోమ సింధు, రాంబాబు ఏర్పాట్లు చేశారు. జిల్లా కేంద్రంలోని వెంకట్రామ థియేటరు పక్కనగల శ్రీరంగం వీరలక్ష్మి, లక్ష్మీనర్సయ్య నిలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు జరగనున్నాయి.

లోక కల్యాణార్థం, పర్యావరణ పరిరక్షణ కోరుతూ..



లోక కల్యాణార్థం, పర్యావరణ పరిరక్షణలో భాగంగా శ్రీ మహాలక్ష్మి గణపతి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నాం. మట్టి గణపతి విగ్రహాల కంటే కూడా గోమయ గణపతి విగ్రహాలను పూజించడం భక్తులకు ఎంతో శుభసూచకమని బ్రహ్మ అనంతరం అంతటి వారైన బ్రాహ్మణోత్తములు చెప్పిన మేరకు గోమయ గణపతిని ఏర్పాటు చేసి పూజిస్తున్నాం. మట్టి విగ్రహాలను పూజిస్తూ భావి తరాలకు కాలుష్య రహిత సమాజాన్ని అందించాలనేది మా లక్ష్యం. 23 ఏళ్లగా ఉత్సవాలు నిర్వహిస్తున్నాం.

- ఎస్‌వీ నాగేశ్వర్‌రావు, ట్రస్టు సభ్యుడు

ఓట్ల కోసం వస్తే తరిమికొట్టాలి

- ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్



చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

నెల్లికుదురు: నిరుపేదలను పట్టించుకోని పార్టీలు ఓట్లు అడగడానికి గ్రామాల్లోకి వస్తే తరిమికొట్టాలని ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ ప్రజలకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆదివారం స్థానిక నాయకులతో కలిసి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 65మందికి రూ.65,07,540 లక్షల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో సీఎం అభ్యర్థి ఎవరో తెలియని నాయకులు ఓట్లు అడగడానికి ఏ మొహం పెట్టుకుని వస్తారని అన్నారు. ఇప్పటి వరకు రూ.250 కోట్లతో నియోజకవర్గంలోని రహదారులను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలల్లో బీటీ రోడ్లకు రూ.22కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. కేసీఆర్ ప్రవేశపెట్టి అందిస్తున్న సంక్షేమ పథకాలు ఏదోవిధంగా ప్రతి ఇంటికి అందుతున్నట్లు చెప్పారు. ప్రజలు ఆలోచించి కారుగుర్తుకు ఓటువేసి మరోసారి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అంతకు ముందే మండలంలోని చిన్నముప్పారం పెద్దతండా, రాజులకొత్తపల్లి, శ్రీరామగిరి, మధనతుర్తి, నెల్లికుదురు గ్రామాల్లో పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థికసాయం చేశారు. కార్యక్రమంలో రైతు సమితి జిల్లా కోఆర్డినేటర్ బాలాజీ నాయక్, తహసీల్దార్ రాజు, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ యాదగిరిరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు వాణి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు రహెమాన్ పాల్గొన్నారు.

మతసామరస్యాన్ని కాపాడాలి



కురవి: మాట్లాడుతున్న సీఐ రమేష్

కురవి: గణపతి నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకుని పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న గణపతి మండపాల నిర్వాహకులు మతసామరస్యాన్ని కాపాడాలని మహబూబాబాద్ రూరల్ సీఐ బి.రమేష్ అన్నారు. ఆదివారం కురవి పోలీస్‌స్టేషన్ ఆవరణలో మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందూ, ముస్లిం, క్రిస్టియన్ సోదరులందరూ సమానంగా ఉండాలన్నారు. ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై గోపి పాల్గొన్నారు.

దంతాలపల్లి: మండలం గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై రమేష్‌బాబు తెలిపారు.

శ్రీవిరాట్ విశ్వకర్మ జయంతి



మహబూబాబాద్ రూరల్: జయంతి వేడుకల్లో పాల్గొన్న భక్తులు

మహబూబాబాద్ రూరల్ : శ్రీవిరాట్ విశ్వకర్మ పరమేశ్వర జయంతి వేడుకలు ఆదివారం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో మహబూబాబాద్ మండల విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వంగాల సోమనర్సయ్యచారి, పమ్మి సనాతనచారి, నాగమణీశ్వర్, పూర్ణ, హరికిషన్, హరికృష్ణచారి పాల్గొన్నారు.

కేసముద్రం: మండల కేంద్రంలోని కేసముద్రంస్టేషన్, కేసముద్రంవిలేజ్, అమీనాపురం గ్రామాల్లో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాల్లో విశ్వకర్మ జయంతి వేడుకలను ఆదివారం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

గార్ల: మండలంలోని తిర్లాపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో విశ్వకర్మ జెండాను బోల్లోజు రత్నమాచారి, సత్యవతి దంపతులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ శివాజీచౌహాన్, విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు.

దోర్నకల్: మండలంలోని వెన్నారం గ్రామంలో ఆదివారం విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామంలోని శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ఆవరణలో జరిగిన వేడుకల్లో విశ్వకర్మ పతాకాన్ని ఆలయ ధర్మకర్త వెగ్గలం భూపాలాచారి ఆవిష్కరించారు. కార్యక్రమంలో వెగ్గలం భూపాలాచారి, సంచర్ల దామోదరాచారి, బ్రహ్మచారి, విశ్వనాథం, రవీంద్రాచారి పాల్గొన్నారు.



కేసముద్రం: అమీనాపురంలో..

పెద్దవంగర: మండల కేంద్రంలోని విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థాన చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, విశ్వకర్మ సంఘం మండల అధ్యక్షుడు మల్లికార్జున చారి, సర్పంచ్ లక్ష్మీ పాల్గొన్నారు.

తొర్రూరు: మండలంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కల్లూరి నాగేంద్రాచారి, ప్రతినిధులు పూర్ణాచారి, చంద్రశేఖరాచారి పాల్గొన్నారు.

సాయుధపోరాట వారసులు కమ్యూనిస్టులే

తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను ఆదివారం జిల్లా వ్యాప్తంగా కమ్యూనిస్టులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాలు ఆవిష్కరించి జెండావందనం చేశారు. సాయుధ పోరాట అమరులకు నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటానికి కమ్యూనిస్టులే వారసులన్నారు. నిజాం ప్రభుత్వం విలీనమైన తెలంగాణ సాయుధ పోరాటాన్ని బీజేపీ వక్రీకరించిందన్నారు. బీఆర్ఎస్ సీఎం కేసీఆర్ విచిత్ర వాదన చేస్తున్నారని తెలంగాణ ప్రజలను పీడించిన నైజాం రాజు సమాధి వద్ద పూలు పెట్టి గొప్ప రాజుగా పొగుడుతున్నాడన్నారు. 1948 సెప్టెంబర్ 17న కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని రాజకీయ పార్టీలు లబ్ధి కోసం వాడుకుంటున్నాయని, సెప్టెంబర్ 17ను విద్రోహదినంగా పాటించాలన్నారు.

- సాక్షి నెట్‌వర్క్



నెహ్రూసెంటర్: జెండా ఆవిష్కరిస్తున్న అజయ్‌సారథిరెడ్డి



బయ్యారం: నివాళులర్పిస్తున్న నాయకులు



మహబూబాబాద్ రూరల్: ముడుపుగల్ గ్రామంలో..



దోర్నకల్: మాట్లాడుతున్న శ్రీనివాస్



నెల్లికుదురు: మాట్లాడుతున్న రాజన్న



మరిపెడ: మాట్లాడుతున్న వీరయ్య

ఆర్థికసాయం

గూడూరు: మండలంలోని మచ్చర్ల గ్రామానికి చెందిన కొట్టెం కుసుమాంజలి నీట్ ఫలితాల్లో ఎంబీబీఎస్ సీటు సాధించింది. కానీ నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థినికి ఆదివాసీ ఉద్యోగుల సంఘం నాయకులు రూ.40వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కృష్ణమూర్తి, నాగయ్య, సమ్మయ్య, వెంకన్న, స్వామి, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

కురవి: సీరోలు మండల కేంద్రంలో సీరోలు మండల టీయుడబ్ల్యూజే(ఐజేయూ) నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులు పూర్ణచందర్, బేతమల్ల సహదేవ్ నేతృత్వంలో జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్ సమక్షంలో ఎన్నిక జరిగింది. అధ్యక్షుడిగా పత్తి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా మడ్డి వీరన్న, ఉపాధ్యక్షులుగా బండి దీపక్, మురళీ, సహాయ కార్యదర్శులుగా గంగారపు సుధాకర్, మహేష్, కోశాధికారిగా వేణు, వెంకటనారాయణ, జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా మలిశెట్టి వేణు, కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాస్, ప్రసాద్‌లను ఎన్నుకున్నారు.

పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి



తొర్రూరు: స్వచ్ఛ భారత్‌లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్

తొర్రూరు: పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు స్థానికులు సహకారం అందించాలని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, కమిషనర్ సరస్వతీ అన్నారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టారు. వైస్ చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డి, ఫ్లోర్‌లీడర్ శ్రీనివాసరావు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌ను నియంత్రించాలి

డోర్నకల్: ప్రజలు ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని నియంత్రించాలని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న కోరారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం బతుకమ్మ పార్కు వరకు ర్యాలీ నిర్వహించి, పార్కులో గడ్డి, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ, కౌన్సిలర్లు శరత్, జనార్దన్, బసిక అశోక్ పాల్గొన్నారు.

జంగిలిగొండలో..

మహబూబాబాద్ రూరల్: స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని జంగిలిగొండ గ్రామంలో పరిసరాల పరిశుభ్రత చేపట్టారు. సర్పంచ్ పంజాల సాయిలు, గ్రామ జీపీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ ఉమారాణి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రెడ్యానాయక్ పరామర్శ



మరిపెడ రూరల్: మండలంలోని గిరిపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పీవీఆర్ శాస్త్రి కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. అదేవిధంగా మండలం కేంద్రంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని లూనావత్‌తండా గ్రామ పంచాయతీకి చెందిన లూనావత్ చిన్ని, రఘులు తీవ్ర గాయాలై ఖమ్మం కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ ఇరువురిని పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్, ఎంపీపీ గుగులోతు అరుణరాంబాబు, జెడ్పీటీసీ తేజావత్ శారదరవీందర్‌నాయక్, వైస్ ఎంపీపీ గాదె అశోక్‌రెడ్డి, మున్సిపాలిటీ చైర్మన్ సింధూర పాల్గొన్నారు.